వేములవాడ: రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకుంటున్న నాయకులు

కేక్‌లు కోసి.. పూజలు చేసి..

వేములవాడ/ రుద్రంగి/ కోనరావుపేట, మార్చి 17: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మనోహర్‌రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. తర్వాత ఆలయం ముందు పటాకులు కాల్చి, కేక్‌లు కోసి సంబురాలు జరుపుకొన్నారు. ఇక్కడ కౌన్సిలర్లు నరాల శేఖర్, మారం కుమార్, నాయకులు నీలం శేఖర్, కొండ నర్సయ్య, కుమ్మరి శ్రీనివాస్, కందుల క్రాంతి కుమార్, కమలాకర్‌రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, యామ తిరుపతి, రవి గౌడ్, శేఖర్, వెంకట్‌రెడ్డి, రాఘవరెడ్డి, మహేశ్, వాసాల శ్రీనివాస్, పోతు అనిల్‌కుమార్, జడల చిన్న శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

● రుద్రంగిలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొడగంటి శ్యామ్ ఆధ్వర్యంలో ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఇక్కడ నాయకులు మరిపెల్లి విశాల్, ఉప్పులూటి గణేశ్, సతీశ్, నాగరాజు, మహేశ్, సుమన్, మహేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

● కోనరావుపేట మండలం మామిడిపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాలయం ఆవరణలో కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ యువ నేతలు తీపిరెడ్డి మహేందర్‌రెడ్డి, అన్నాడి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జవ్వాజి మల్లయ్యగౌడ్, రంజిత్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నేతన్నలను ఆదుకుంటాం

● మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● అమాత్యుడిని కలిసిన సీపీఐ నాయకులు

మంత్రి నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే సాంబశివరావుతో మాట్లాడుతున్న నాయకులు

రాజన్న సిరిసిల్ల, మార్చి 17 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి నేతన్నలను ఆదుకుంటామని చేనేత జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హామీఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, లాల్‌బావుటా చేనేత పవర్‌లూం కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి ఆదివారం పార్టీ రాష్ట్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోణం నేని సాంబశివరావు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని వివరించారు. యజమానులకు పెండింగ్ బకాయిలు విడుదల చేసి, కొత్త వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు పని కల్పించాలని వారు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు పలుమార్లు తమ దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల పరిస్థితులపై మంత్రుల బృందం సమీక్ష జరిపినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీఇచ్చారు. ఇక్కడ నాయకులు అజయ్, వేణు, ఎనగందుల రాజు, వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి వెల్దండి దేవదాస్, గోవిందు రవి, బూట్ల నవీన్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అకాల వర్షం

అన్నదాతలకు తీరని నష్టం..

వీర్నపల్లి: మండల కేంద్రంలో నేలవాలిన వరి పంట

● నేలవాలిన పంటపొలాలు
● పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

గంభీరావుపేట/ముస్తాబాద్/వీర్నపల్లి, మార్చి 17: జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి వడగండ్ల వాన పడడంతో పొట్టదశకు వచ్చిన పంటపొలాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులకు ధైర్యం చెప్పారు. ఈ క్రమంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో దెబ్బతిన్న పంటపొలాలను జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ పరిశీలించారు. వ్యవసాయాధికారులు నష్టపోయిన పంటవివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తారని జడ్పీటీసీ సూచించారు. అదే విధంగా గంభీరావుపేట, పొన్నాలపల్లెలో పొలాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి పరిశీలించారు.

● ముస్తాబాద్ మండలం చీకోడు, చిప్పలపల్లి, నామాపూర్, గోపాలపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి వడగండ్ల వానపడగా, పొట్టదశలో ఉన్న వరి నేలవాలింది. రైతుల పంటపొలాలను వ్యవసాయాధికారులతోపాటు నాయకులు ఆదివారం పరిశీలించారు.

● వీర్నపల్లి మండలంలోని రంగంపేట, లాల్‌సింగ్ తండా, వన్‌పల్లి, శాంతినగర్‌లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారి భూంరెడ్డి పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని 31మంది రైతులకు చెందిన 58ఎకరాల వరి నేలవాలింది. పలు చోట్ల వడగండ్లతో ధాన్యం రాలిపోయింది. నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని ఏవో పేర్కొన్నారు. ఆయన వెంట నయాబ్ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్, ఏఈవో శ్రీధర్, తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: గోరంటాలలో దెబ్బతిన్న వరిచేనును పరిశీలిస్తున్న జడ్పీటీసీ విజయ, నాయకులు

కార్మికులకు ఉపాధి కల్పించండి

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి

వేములవాడ: విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు వేణు, రాములు

వేములవాడ, మార్చి 17: వస్త్ర పరిశ్రమలో కార్మికులందరికీ చేతినిండా ఉపాధి కల్పించాలని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేణు, కడారి రాములు ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏడేండ్లుగా కార్మికుల సంక్షేమ పేరిట యజమాలకు సింహభాగం లబ్ధి చేకూరిందన్నారు. ప్రస్తుతం పనులు లేకపోవడంతో కార్మికులు, గుమస్తాలు, ఆసాములు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న తడక శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

కోనరావుపేట, మార్చి 17: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకుసాగుతానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పల్లిమక్త, మంగళ్లపల్లి గ్రామాల్లో కృతజ్ఞతా ర్యాలీకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం విప్‌కు స్వాగతం పలికారు.

రాజన్న సన్నిధిలో ప్రముఖులు

వేములవాడ టౌన్, మార్చి 17: వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, తలనీలాలు సమర్పించుకున్నారు. తర్వాత నిలువెత్తు బంగారాన్ని పంచిపెట్టారు. భక్తిశ్రద్ధలతో రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. రాజన్నను ఎనిమిది వేలకు పైగా భక్తులు దర్శించుకోగా, రూ.9లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే స్వామివారిని ప్రముఖులు దర్శించుకున్నారు. కాగా, స్వామివారిని జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ, రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకుడు బొడ్ల శైలజ దర్శించుకున్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించగా, పర్యవేక్షకులు తిరుపతిరావు, సిరిగిరి శ్రీరాములు స్వామివారి ప్రసాదం అందజేశారు. ఇక్కడ ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, సంకెపల్లి పవన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

● కలెక్టర్ అనురాగ్ జయంతి
● రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

నాయకులకు ఎన్నికల నియామవళిపై దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్

రాజన్న సిరిసిల్ల, మార్చి 16 (నమస్తే తెలంగాణ): లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి రాజకీయ సూచించారు. ఆదివారం ఆయన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొత్త ఓటర్లు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఓటుహక్కు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. తుది ఓటరు జాబితాలో ఓటుహక్కు రాకుంటే బూత్ లెవల్ ఎలక్ట్రోరల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీ-విజిల్ 1950 నంబర్, ఎస్జీఎస్పీకి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన ఇస్తామన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా, ప్రలోభపెట్టే విధంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదును వంద నిమిషాల్లో పరిశీలించిన తర్వాత పరిష్కారం చూపిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే విషయంలో కలెక్టర్ కార్యాలయంలోని డీపీఆర్వో నేతృత్వంలో ఏర్పాటైన ఎంసీ, ఎంసీకి సమాచారం ఇవ్వాలన్నారు. కరపత్రాలు, పోస్టర్లపై కచ్చితంగా ముద్రించిన వారి పేరు, ఫోన్ నంబర్లు ఉండాలని స్పష్టం చేశారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియా వినియోగంలో రాజకీయ పార్టీలు, యువత జాగ్రత్త వహించాలని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనల, చిత్రాలు షేర్ చేయవద్దని సూచించారు. అనవసర మెసేజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురికావద్దని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, గౌతమిపూజారి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేశ్వర్, రమేశ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసేవరకు 'ప్రజావాణి' రద్దు

కలెక్టరేట్, మార్చి 17: ఎన్నికల ప్రక్రి య ముగిసే వరకు కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజావాణిని తాత్కాలికంగా రద్దు చేశామని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

బెదిరింపులకు పాల్పడిన ఒకరి రిమాండ్

తెలంగాణ చౌక్, మార్చి 17: భూకబ్జాలు చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం డబ్బు వసూళ్లు చేసి, బెదిరింపులకు పాల్పడుతున్న ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం వెల్లడించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పద్మనగర్‌కు చెందిన వేముల కనకనారాయణ, రాజ్యలక్ష్మి, గాజుల లతకు సర్వే నంబర్ 247లో భూమి ఉన్నది. ఈ భూమిని పెద్దూరి తిరుపతి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తిరిగి ఆ భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

తల్లిదండ్రులపై ప్రేమతో..

● ఘనంగా షష్టిపూర్తి చేసిన కూతుళ్లు ● అభినందించిన గ్రామస్తులు

కొలనూర్‌లో తల్లిదండ్రులు లక్ష్మీదేవయ్యతో కూతుళ్లు

కోనరావుపేట, మార్చి 17: కన్న తల్లిదండ్రులకు కొడుకులు లేని లోటు తీర్చారు ఆ కూతుళ్లు.. కని పెంచి పెద్ద చేసిన అమ్మనాన్న కష్టాలను చూసి చలించిపోయారు. వారు చేసిన సేవలకు గానూ కూతుళ్లు తల్లిదండ్రులకు షష్టిపూర్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. కొలనూర్‌కు చెందిన తొత్తల్ల లక్ష్మీదేవయ్య దంపతులకు ఐదుగురు కూతుళ్లు రేణుక, తార, రాధ, లయ, సంజన ఉన్నారు. కూతుళ్లు పుట్టారని దేవయ్య ఎనాడూ బాధపడలేదు. కూతుళ్లను మంచిగ పెంచాలని నిశ్చయించుకొని 20ఏండ్లు గల్ఫ్ వెళ్లాడు. తర్వాత కూతుళ్ల పెళ్లిల్లు చేశాడు. వారంతా ఆనందభాష్పాలతో తల్లిదండ్రులకు తెలియకుండానే షష్టిపూర్తి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఊరంతా భోజనాలు పెట్టి.. డీజే పాటలతో ఆనందంగా గడిపారు.

వట్టిమల్లలో సిద్ధోగం

ఊరేగింపుగా ఆలయానికి వెళ్తున్న మహిళలు, గ్రామస్తులు

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సిద్ధోగం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం పోచమ్మ వేడుకలు నిర్వహించారు. బైండ్ల పూజారుల ఆటపాటలతో మహిళలు ఇంటికో బోనంతో ఊరేగింపుగా పురవీధుల గుండా ఆలయానికి తరలివెళ్లారు. తర్వాత అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

– కోనరావుపేట, మార్చి 17

క్రికెట్ టోర్నీ విజేత వీఎండీ11

వేములవాడ, మార్చి 17: వేములవాడలో జిల్లా లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వీఎండీ 11జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకుడు భార్గవ్ తెలిపారు. టోర్నమెంట్‌లో 16జట్లు పాల్గొనగా, ఫైనల్‌లో వేములవాడకు చెందిన వీఎండీ 11జట్టు విజయం సాధించిందని తెలిపారు. సదరు జట్టుకు కప్‌తోపాటు రూ.30వేల ప్రైజ్‌మనీ కూడా అందించినట్లు ఆయన చెప్పారు.

వీఎండీ11 జట్టుకు కప్‌తోపాటు ప్రైజ్‌మనీ అందజేస్తున్న నిర్వాహకులు

తాటిచెట్టు పైనుంచి కిందపడి

● ఎదురుగట్లలో గీత కార్మికుడి మృతి

వేములవాడ రూరల్, మార్చి 17: తాటిచెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికుడి మృతి చెందిన ఘటన వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్లలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పొన్నం పరశురాములు (55) రోజువారీ మాదిరిగా ఆదివారం ఉదయం కల్లుగీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి చెట్టు పదన కావడంతో కాలుజారి కిందపడగా, అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబీకులు బోరున విలపించారు. పరశురాములుకు భార్య దేవేంద్రతోపాటు ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. పరశురాములు మృతితో గ్రామంలో విషాదం నెలకొన్నది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌కు పరామర్శ

సిరిసిల్ల రూరల్, మార్చి 17: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో బీఆర్ఎస్‌వై నేత బొల్గం శ్రీనివాస్‌గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మండల నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇక్కడ జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, సారంపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్, బీఆర్ఎస్‌వై జిల్లా నేత సిలువేరి చిరంజీవి, తదితరులు ఉన్నారు.

మత్స్య పారిశ్రామిక డైరెక్టర్‌కు అభినందనలు



దేవయ్యను అభినందిస్తున్న కౌన్సిలర్ రెడ్యానాయక్, నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 17: జిల్లా ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘ డైరెక్టర్ జెట్టి దేవయ్యకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఆదివారం ఆయనను సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు వొజ్జల అగ్గిరాములు, కౌన్సిలర్ భూక్యా రెడ్యనాయక్, సీనియర్ నేత ఎరవెల్లి వెంకటరమణరావు అభినందించారు. ఇక్కడ నాయకులు ఆదిపెల్లి దేవాగౌడ్, విడుగురాళ్ల బాలరాజుగౌడ్, ఎరవెల్లి శ్రీనివాసరావు, లడ్డూబాయి, తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట, మార్చి 17: మండల కేంద్రానికి చెందిన మంద నారాయణ(57) తిమ్మాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. నారాయణ కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి తిమ్మాపూర్ నుంచి ఎల్లారెడ్డిపేట వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు నారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్లకు తరలించి వివరాలు సేకరిస్తున్నారు.

ఒకరిపై కేసు నమోదు

తెలంగాణ చౌక్, మార్చి17: అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని కులంపేరుతో దూషించిన ఒకరిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం వెల్లడించారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన గట్టుపల్లి భీముని అనే మహిళ పేరు మీద ఉన్నటువంటి భూమిని కోడి అంతయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఆ భూమి నుంచి ఖాళీ చేయమంటూ కులం పేరుతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అంతయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు

ముస్తాబాద్, మార్చి 17: పదో తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించే వార్షిక పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఎంఈవో భూక్యా బన్నాజీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బాలుర పాఠశాలలో 257 మంది, బాలిక పాఠశాలలో 280 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులు సమయానికి ముందే కేంద్రాల వద్దకు రావాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎంఈవో సూచించారు.

ఆర్ఎంపీ, పీఎంపీల ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల టౌన్, మార్చి17: సిరిసిల్ల పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో గల ఆర్ఎంపీ, పీఎంపీ భవనంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, మున్సిపల్ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పద్మనగర్‌లో పోచమ్మ బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

బోనమో పోచమ్మ తల్లీ

సిరిసిల్ల టౌన్, మార్చి 17: సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌లో పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. పోతురాజుల ఆటపాటలు, యువకుల నృత్యాలతో సందడి నెలకొన్నది. కార్యక్రమంలో స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఇల్లంతకుంట, మార్చి 17: రహీంఖాన్‌పేటలోని 11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్నందన సోమవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మాజీ సర్పంచ్‌కు లబ్ధిదారుల సన్మానం

ఇల్లంతకుంట, మార్చి 17: పెద్దలింగాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్‌ను ఆదివారం డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు శాలువా కప్పి సన్మానించారు. అర్హులను గుర్తించి ఇండ్లు ఇప్పించిన మాజీ సర్పంచ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న లబ్ధిదారులు